# అస్పృశ్య గంగ

ముసకమసకగా తెల్లవారింది. జనం రద్దీ పెరిగింది. సైకిళ్లు, రిక్షాలు రాకపోకలు పెరిగాయి. బృహదీశ్వరాలయంలో గీతోపదేశం రికార్డు పెట్టారు. గుడి గంటలు రికార్డు మ్యూజిక్‌లో కలిసిపోయాయి.

కర్మణ్యే వాధి కరస్తే రికార్డు అరిగిపోయింది. కర్మణ్యేవ మళ్లీమళ్లీ వినబడుతూ వుంది. అరిగినా మంచిపనే అయింది. పూజారి ఎప్పుడు వింటాడో, ఎప్పుడు మేల్కొంటాడో ఎప్పుడు రికార్డు సరి చేస్తాడో అంతదాకా ఈ గీతోపదేశ సంగీత హింస భరించక తప్పదు.

రాత్రి బైట మంచం దగ్గరకు వచ్చి, భాగీరథి అడిగింది.

'బాయిలో నీళ్లు పడతాయా?'

'ఆఁ'

'అంత నమ్మకమా?'

'ఆఁ'

'ఏమిటంత నమ్మకం?'

'మనం ఎవరికీ హాని చేయలేదు. మనకెవరూ హాని చేయరు. ప్రకృతి అయినా, భూమి అయినా, గాలి అయినా, బండయినా, దేవుడయినా సరే'

'అయితే ఇంకా ఖర్చు ఉంటుంది కదా!'

'ఉంటుంది. బావి చూట్టూ గోడ కట్టించాలి. చప్టా వేయించాలి. గిలక వేయించాలి.'

'బాగుంటుంది' అంది తృప్తిగా. 'నీళ్లు పడాలి గదా' అంది బెంగగా. 'గోవిందు వాళ్లు వస్తారా?' ప్రశ్నించింది.

'వస్తారు. పేలుస్తారు. నీళ్లు పడతాయి. తోడుకుంటాం.' - 'ఎవరు కావాలన్నా తోడుకోనిస్తాం.' అన్నాడు, అని 'వాళ్లు తోడుకుంటారో లేదో' అన్నాడు. 'నీళ్లు తోడి పోస్తాం.' అన్నాడు. 'పోయించుకుంటారో లేదో' సందేహించాడు.

'ఒక పని చేద్దాం' అన్నాడు ఉత్సాహంగా. మిషను పెడదాం. పైపు వేద్దాం. పైపు వీధిలోకి తెద్దాం. కుళాయి పెడదాం. ఎవరు కావాలన్నా నీళ్లు పట్టుకుపోతారు. ఇక ఎవరికీ ఏ సందేహమూ వుండదన్న సంతోషం కలిగింది.

'మన నీళ్లు వాళ్లు తాగవచ్చు కానీ, మనమంటుకొనే బావి వాళ్లు తాకరాదు. అంతేనా'

'అవును' అన్నాడు.

'మనమా తేడా పాటిస్తామా?'

'మనకోసం కాదు. వాళ్లు మడీ తడీ అంటారు కదా. వాళ్లకే కష్టమూ లేకుండా చేయటానికి ఏర్పాటు బాగుంటుంది.'

### జరిగిన కథ

వినాయక్ లెక్చరర్. భార్య టీచరు. వినాయక్ మాదిగ కులస్థుడు. భార్యాబిడ్డల్ని పోషించుకుంటూ తపోవనంలో అప్పోసప్పో చేసి ఇల్లు కట్టుకుంటాడు. తాగునీటి సమస్యతో వేగలేక సొంతంగా బావి తవ్వించుకోవాలనుకుంటాడు. ఆ పనిని గోవిందుకు అప్పగిస్తాడు. అయితే బావిలో బండ పడుతుంది. ఎలాగైనా అప్పులో అప్పు చేసి బండ పగలగొట్టించుకోవాలనుకుంటాడు.

భాగీరథికీ జవాబు ఇష్టం లేదు.

'మనమీద వాళ్లు పాటించే నియమాలను మన మీద మనమే వాళ్లకోసం పాటించటం బాధగా లేదా?'

అతను బిత్తర పోయాడు. ఆమె అంత లోతుగా ఆలోచిస్తుందని కొత్తగా తెలుసుకున్నాడు. సంతోషం కలిగింది.

'చూడు నాదొక గర్వం. అహంకారం. పొగరు. నా నీళ్లు వీళ్లు తాగారన్న తృప్తి. మా నీళ్లు వీళ్ల దాహం తీర్చాయని, తిండి వండి పెట్టాయని, స్నానంలో శరీర

-కొలకలూరి ఇనాక్

మంతా తాకాయని అనుకోవటం ఆనందం. అదొక అతిశయం, వాళ్లకు ఇష్టమయ్యేటట్లు మన నీళ్లు వాళ్లకిద్దామని ఆలోచన. అశ.స్వార్థం. అహంకారం.'

'నీళ్లిద్దాం. అడ్డగించ వద్దు. కావలసి వస్తే తోడుకుపోతారు: మిషను పెట్టటం పైపు వేయటం కుళాయి బిగించటం అంతా దండగమారి ఖర్చు. ఖర్చు మాట అలా ఉంచండి. వాళ్ల నీళ్లు తాగాలన్న ఆరాటంలో మన అనర్హతకు సంబంధించిన అనిష్టం లేకపోలేదు.'

ఆమె అంతస్తు తాను అందుకోలేనంత ఎత్తులో ఉందని అనిపిస్తూ ఉంది. నిజానికి ఆమె ఆలోచన సూటిగా ఉంది. అతనికి సంతోషం కలిగింది.

అతనికి ఆలోచన తెగలేదు. తన మాటలు మలిన రహితం కావు. తన గంగ వాళ్లు తాగాలనుకోవటంలో ఎంతో కొంత మలినం లేకపోలేదు. నీటికి ఏ పాపం లేదు. దానికి మాలిన్యం జనం వల్ల సంక్రమిస్తుంది. బావి నీరు ఎవరి సొంతమూ కాదు. బావి సొంతం. నీరు కాదు, అది దైవదత్తం. అది జనం నీరు. అది అవసరమైన వాళ్లకు అనుగ్రహం. భూమి స్తన్యం. ఏ బిడ్డ అయినా తాగవచ్చు. దానికి ఏ పంకమూ అంట



దు. జనం తలకాయల్లో మురికి లేదు. భేదం లేదు. తేడాలేదు. స్పృశ్యం. అస్పృశ్యం లేదు. జలం అఖండ పావిత్ర్యం.

భర్త ఆలోచన మైకం నుంచి, తిమ్మిరి నుంచి మేలుకోక ముందే భార్య నెమ్మదిగా అంది. 'ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది. బండ పగలాలి. నీళ్లుండాలి. పడాలి. మన ప్రాప్తం ఎట్లుందో ఏమో!'

బిత్తర పోయిన భర్త క్షణకాలం నిరుత్తరుడయ్యాడు. వెంటనే 'ఆలు వుంది. చూలు వుంది. ప్రసవమే కావాలి. అది ఆగదు.'

'ఏమో!'

'బండ బద్ధలవుతుంది. వరద ఉప్పెనలాగా జల పడుతుంది. నీరొస్తుంది. బావి నిండుతుంది. మనం తాగుతాం. జనం తాగుతారు. పిల్లలు సంతోషిస్తారు. కాలనీ అనందిస్తుంది.'

దూరంగా అనంతపురం అవతల బుక్కరాయ సముద్రం పక్కగా దేవరకొండ మీదుగా నెత్తురు ముద్ద లాంటి సూర్యుడు ఉదయించాడు. బావిలో జల పడితే నీరొచ్చినట్లుగా వెలుగు కిరణాలు భూమిని కావిలించుకొంటున్నాయి.

అనంతపురం నుంచి సూర్యుణ్ణి నెత్తిన మోసుకొంటూ గోవిందు వచ్చాడు. భుజాన పికాసి ఉంది. కొడుకునూ భార్యనూ వెంట తీసుకొని వచ్చాడు. వాళ్లు బరువుగా గంపలు మోసుకొచ్చారు.

గోవిందు చొక్కా విప్పి పక్కన పెడుతున్నపుడు వాళ్లు మేకుకు తాడు కట్టి లోపలికి వదిలారు. గంపల్లో తెచ్చిన సామాను సర్దుతూ ఉన్నారు. గోవిందు మేకు గట్టి చేసి, తాడు లాగి చూచి, ఉలి, సుత్తి బొడ్లోదోపి బావికి దండం పెట్టి తాడు మీదగా బావి కన్నాలలో నుంచి లోపలికి దిగాడు. మరుక్షణం పని ప్రారంభించాడు. బండ తొలుస్తున్నాడు.

బీడీ ముట్టించుకున్న కొడుకు పొగ పీలుస్తూ తాడు మీదుగా లోనికి దిగాడు. బావి గట్టు మీద ఆమె కూర్చుని ఉంది. తండ్రీ కొడుకులు ఆ బీడీనే మార్చి మార్చి తాగుతున్నారు. ఇద్దరూ చెరొక 'తొలి' చేస్తున్నారు.

బెణకప్ప వచ్చాడు. తొంగి చూశాడు. 'మల్లా పనా?' అన్నాడు. అతను ఔనన్నాడు. ఆటంకం లేని ఆకాశం నుంచి సూర్యుడి ప్రతాపం నేలను తాకుతూ ఉంది. ఇంకా నేల వేడెక్క లేదు. కొండ గాలి తేలుతూ ఉంది. చల్లగా వుంది.

భాగీరథి కాఫీ తెచ్చి ఇచ్చి బావిలోకి తొంగి చూచి, భర్త ముఖంలోకి పరామర్శగా చూచి వెళిపోయింది.

ఇంట్లో నలుగురూ సందడి ప్రారంభించారు. పొరుగిళ్ల పిల్లలు తోడయ్యారు. వాళ్లదెంత మధురమైన గోల! ఎంతో హాయిగా వుంది.

అతను లెక్చరర్ కావటం వల్ల, గంటల తరబడి పాఠాలు చెప్పటం వల్ల, శబ్దమంటే ఇష్టమై నిశ్శబ్దమంటే అనిష్టమై పిల్లల ఆటల అల్లరి ఇష్టం కాబోలునని ఆమెకు అనిపిస్తుంది. ఆమె గోల భరించలేదు. ప్రశాంతంగా ఉండడం ఇష్టమంటుంది.

భర్త కొన్ని సందర్భాలలో తనలోకి తాను కుంచించుకొని పోయి గంటల తరబడి ఏకాంతంగా కూర్చుంటాడు. అంత ఏకాంతంగా అంత నిశ్శబ్దంగా ఇంత అల్లరి, ఇంత గోల భరించే మనిషి వుండగలగటం ఆమెకు ఆశ్చర్యంగా ఉంటుంది.

ఇంత కాలం నిశ్శబ్దంగా వున్న బావిని చూడాలంటే ఆమెకు భయంగా ఉండేది. బండ తొలుస్తున్న మోతకి బావి సశబ్దమై ప్రతి ధ్వనిస్తూ టంగ్ టంగ్ శబ్దం ఆమెకు భరింప శక్యం కాకుండా వుంది. బావి శబ్దం అమిత ఇష్టంగా ఆలకిస్తూ ఉన్నాడు భర్త. పనిలేక పోయినా అటూ ఇటూ తిరుగుతూ ఉన్నాడు.

బృహదీశ్వరాలయానికి వచ్చే వాళ్లు పోయే వాళ్ళ అంతులేదు. ఇంటి దగ్గరకు వచ్చి బావిలోకి తొంగి చూచి 'బావి పనా' అంటున్నారు. 'బండ బడిందా?'



## పాపం టాబూ

**తన** ఇంటిచుట్టూ అన్నిసార్లు తిరిగి కలిసి మాట్లాడి ఆశ చూపెట్టిన ధనోవాని చివరకు వయ్యారి భామ టాబూకి సున్నా మిగిల్చాడు. 'బిచ్చూ' సినిమా తీస్తున్న ధనోవాని అందులో హీరో బాబీడియోల్ సరసన టాబూని బుక్ చేస్తాడని అందరూ అనుకున్నారు. ఎందుకంటే అన్నిసార్లు టాబూని కలిసి మాట్లాడాడు కాబట్టి. కానీ చివరి నిముషంలో రాణీముఖర్జీని తీసుకున్నాడు. ఇలాచేశారేంటి అని అడిగితే బాబీ సరసన రాణీ అయితే బాగుంటుంది. అందుకని అన్నాడు. టాబూతో సమావేశమైంది భవిష్యత్తులో తీయబోయే మరో సినిమా కోసం చర్చించటానికట. (ఇప్పటినుంచే కలిసి చర్చించేవి ఏం ఉంటాయంటున్నారు విన్నవారు)

అంటున్నారు. 'కష్టమే' అంటున్నారు. వెళిపోతున్నారు. ఒకే సమాధానం చాలా మందికి చెప్పవలసి వచ్చింది. అవునన్నాడు. అవునవునన్నాడు. ముందు ముందుగా జవాబులు చాలా సేపు చెప్పాడు. రాను రాను - అవును - తో సరిపెట్టాడు. - ఔ- తో ఆపాడు. తల ఊపాడు. కళ్లు కదిపాడు. ఇక ఏమీ జవాబు లేక, నీరసంగా ఇంట్లోకి వచ్చి కూర్చున్నాడు.

ఆమె గుడికెళ్లి వచ్చింది. టెంకాయ కొట్టింది. ప్రదక్షిణం చేసింది. ప్రసాదం తీసుకొంది. తండ్రీ కొడుకులకు ప్రసాదం పెట్టమని గోవిందు భార్యకిచ్చింది. ఆమె చిప్ప పగలగొట్టి, కొబ్బరి తీసి, ముక్కలు చేసి, అందరికీ పంచి, బావిలోకి విసిరింది. వాళ్లిద్దరూ బీడీ పంచుకున్నట్లే కొబ్బరి పంచుకొన్నారు. దాన్ని కాల్చే వాళ్లు, దీన్ని తిన్నారు.

పొద్దు బారెడెక్కింది. పిల్లలు జట్లు జట్లుగా వచ్చి, బావిలోకి తొంగి చూచి, మట్టిగుట్ట మీదికెక్కి జారిపోతున్నారు. వదిలేసిన బావి పని మళ్లీ మొదలు పెట్టారని అందరికీ ఆసక్తిగా ఉంది.

'నీళ్లు పడతాయంటావా?' బెణకప్ప అడిగాడు.

'ఆఁ' అన్నాడు. నలుగుర్నీ అడిగానన్నాడు. అడిగే మళ్లీ పని మొదలు పెట్టించానన్నాడు.

పది గంటలకు తండ్రీకొడుకులు కూడబలుక్కొని బావిలోంచి పైకి వచ్చారు. కాళ్లూచేతులూ కడుక్కొని గోడ వారన కూర్చున్నారు. ఆమె ముద్ద పెట్టింది. ఎఱ్ఱగారం రాగిముద్ద ఆరగారగా తిన్నారు. నీళ్లిచ్చింది. తాగారు. చెట్టు నీడన మొదట్లో తలకింద చుట్ట కుదురు పెట్టుకుని వెల్లికిలా పడుకున్నాడు గోవిందు. తల్లీకొడుకు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

ముఖంలోకి తొంగి చూస్తున్న వినాయక్‌తో గోవిందు చెప్పాడు.

'నాలుగు తొలులు!'

'ఇంకెన్ని?'

'రెండు!'

'చాలా?'

'సాల్సాలు!'

అలసట దీరి, ఆకలి దీరి, విశ్రాంతి సరిపోయి, తండ్రీకొడుకులు బావిలోకి దిగబోతున్నప్పుడు అతనడిగాడు.

'నాలుగైదంగుళాలు!'

'చాలా?'

'కొల్లకి. సాల్సాలు!'

ఇద్దరూ బావిలోకి దిగారు. పని మొదలు పెట్టారు. బండలో ఉలి రంధ్రం చేస్తూంది. సుత్తి కొడుతూంది. అంగుళం, అంగుళన్నం వెడల్పుతో నాలుగైదు అంగుళాల లోతుకు తొలిచేస్తారు. ఉలిపొడుగు ఆరంగుళాలు. అంత కంటె లోతుగా తొలిచేయటం సాధ్యం కాదంటాడు గోవిందు. అటువంటి తొలులు ఆరు గావాలంటాడు.

కాఫీ తెచ్చిన బీబీ చెప్పింది. 'లోనికి రావల్లంట అమ్మయ్య జెప్పె'

'వస్తున్నాను పద!'. వెళిపోయింది.

ఏమవుతుందో నీళ్లు పడతాయో లేదోనన్న బెంగతో ఆమె కూర్చుంది. పిల్లలు ఇంటి పట్టున లేరు. పిలిచినా పలకరు. రారు. ఎక్కడ ఆడుకుంటున్నారో ఏమో!

లోపలికి పోయి, భార్యను పలకరించి, ధైర్యం చెప్పి, నీళ్లు పడతాయని భరోసా ఇచ్చాడు. ''బతుకు జూదమయి పోయింది. ధర్మరాజుకే తప్పలేదు. వ్యసనం కాదు. వ్యవహారం. దాని తీరే అంత. ఆడి తీరాలి. గెలుపో ఓటమో మన చేతుల్లో ఏమీ లేనట్లుగా వుంటుంది. ప్రయత్నం మన వంతు. పిల్లల అదృష్టం. ఈ పరిస్థితుల్లో కొండకి వెంట్రుక కట్టటమే. వస్తే కొండ వస్తుంది. పోతే వెంట్రుక పోతుంది. ఈ వెంట్రుకే మనకు పెద్ద బరువు. పెద్ద అప్పు.'


భార్య అడిగింది 'కొండ వస్తుందా!'

'వస్తుంది'

'బండ పగులుతుందా?'

'పగులుతుంది!'. బైటికి వచ్చి బావి చుట్టూ తిరుగుతున్నాడు.

వినాయక్ తాను చేయగలిగింది చేస్తాడు. చేయలేనప్పుడు కాలు కాలిన పిల్లిలాగా తిరుగుతాడు. ఇప్పుడిలా తిరగటం అతని అశక్తతే గుర్తు. తానేమీ చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు ఇలాగే తిరిగే వాడు. భార్యకు హాస్పిటల్లో లేబర్ వార్డులో కాన్పు అవుతుంటే వరండాలో ఇలాగ్గే తిరిగాడు. ఒక్కసారి గాదు. నాలుగు సార్లు. ఇది సరిగ్గా అటువంటి పరిస్థితి. ఈ



## రాణించిన విజయశాంతి



అదరగొట్టే చూపులతో, పాత్రకు తగినట్లు నటన పండించడంలో హీరోలతో సమానంగా పోటీ పడగలిగిన లేడీ అమితాబ్– విజయశాంతి సత్తా ఏంటో 'భారత రత్న'ద్వారా మరోసారి నిరూపితమైందని అంటున్నారు– ఆ సినిమా చూసిన వారు. మిలటరీ అధికారి పాత్రలో (సినిమా సంగతి పక్కన పెడితే) విజయశాంతి అదరగొట్టేసిందనీ, గ్లామర్ పరంగా కూడా విజయశాంతిలో ఇంకా ఊపు తగ్గలేదనీ సినీజన వ్యాఖ్య.

తిరగటం అతడి అసహాయ స్థితికి గుర్తు. ఆందోళనకు నిదర్శనం. బాధ సంకేతం. చింతకు కార్యరూపం!

ఏమీ చేయలేమని తెలిసినా మనిషి ఆరాటం, పోరాటం తప్పవు. ఊరికే కూర్చోలేడు. నిలబడ లేడు. తిరగ లేడు. బావిలోకి తొంగి చూచి, తిరిగి రావటం నూటొక్కటో సారి. ఊరికే! ఏమీ లేదు. పనీ లేదు. ఉండలేడు. చూడలేడు. చూడకుండా ఉండలేడు. అదో జీవన సమరం.

తండ్రీకొడుకులు బండ తొలుస్తున్నారు. నీళ్లు చల్లుతున్నారు. వులితో బండకు బొక్క పెడుతున్నారు. ఒక్కొక్క పెచ్చులేచి పోతూ ఉంది. బండ మీద రంధ్రంలో ఉన్నా ఉలిని ఎడం చేత్తో పట్టుకొన్నారు. కుడిచేత్తో సుత్తితో కొడుతున్నారు. రవ్వలు లేస్తున్నాయి. నీళ్లు పోస్తున్నారు. అణువణువూ తొలుచుకొంటూ పోతున్నారు. అదే పని. కొట్టిందే కొట్టటం. చేసిందే చేయటం. గంటల తరబడి అవే చేతులు. అదే పని, అదే పద్ధతిలో అదే లయలో అలాగ్గే క్రమంగా వరసగా ఒకే మూసలో ఒకే మోతతో ఒకే వేగంతో ఒకే జాగ్రత్తతో ఒకే ఒడుపుతో క్రమంగా తొలిచేస్తున్నారు.

నిజానికీ పని చూడటానికి విసుగుగా ఉంటుంది. చిన్నప్పుడు తప్పు చేస్తే గుంజీళ్లు తీయించే వారు. ఒకే పని వంద సార్లు, దయ తలిస్తే యాభైసార్లు చేయాలి. అలుపు కాళ్లనొప్పి. కీళ్లు వణకటం, చెమట, కన్నీరు, ఏడుపు.

చిన్నపుడు తప్పు రాస్తే నూరు సార్లు రాయాలి. అవే అక్షరాలు. అవే వాక్యాలు. రాసీ రాసీ చేయి నొప్పి. మాష్టర్ని తిట్టటం. తప్పును తిట్టటం. గోవిందుకి అదే పని. అదే క్రమం. ఎవర్నీ తిట్టడు. జీవితాంతం అదే పని. ఓర్పుగా! ఎన్ని బావులు తవ్వాడో! ఎన్ని తొలులు వేశాడో! వంగిన నడుంకు తెలుసు. గడచిన కాలానికి తెలుసు. బావిలో నీళ్లు పడితే తానను భవించాడు. ఆనందిస్తాడు. అనుభవించే వాళ్లను చూసి ఆనందిస్తాడు. గంగను చూసి పొంగిపోతాడు. ఇలా పొంగి పోవటం కోసం ఎన్ని రోజులు ఈ పోరాటం!

గుంజీళ్ళకు ఒక ముగింపు ఉంది. ఉలి దెబ్బలకు ముగింపు లేదు. ఒక్క తొలికి ఎన్ని దెబ్బలు, లెక్క లేదు. తొలులు ఆరే! దెబ్బలెన్ని! బండను బట్టి! బండ సాంద్రతను బట్టి. ఉలి పదును బట్టి, సుత్తి వేణును బట్టి, చేతి బలం బట్టి, సంకల్పబలం బట్టి– ఎన్ని దెబ్బలు?

తండ్రీకొడుకులు నాలుగు చేతులుగా మాత్రమే కనిపించారు. కాలం గడుస్తూ వుంది. వాళ్ల చేతులు ఉలులుగా సుత్తెలుగా మారాయి. రెండు ఉలులు, రెండు సుత్తెలుగా మారారు. చూస్తూ ఉండగానే వాళ్లు ఆరు తొలులై బయట పడ్డారు. మనుషులు మాయమయ్యారు. పనిగా మారారు. పని మాత్రమే కనబడుతూ వుంది. ఫలితం మాత్రమే కనబడుతూ ఉంది. ఉపయోగం ఎదుట పడింది. అవసరమే ప్రత్యక్షమయింది. ఇప్పుడు నిరుపయోగం దృష్టి గోచరం కాదు. అనవసత అగుపించదు. వాళ్లిద్దరూ నిరుపయోగమయ్యారు. వాళ్ల అవసరం తీరిపోయింది. ఆరు తొలులు నోళ్లులాగా గొంతు తడార్చుకొంటున్నాయి. ఇంట్లోని ఆరుగోళ్లులాగా ఆరు తొలులు! మనిషెంత స్వార్థపరుడు. జీవించినంత కాలం తన కోసం తనెంత తపన పడతాడు. వినాయక్‌కి కళ్లు తిరిగినట్లు అనిపించాయి. బావిలోకి చూడటం మానేశాడు. సూర్యుడి వైపు తల తిప్పాడు. సూర్యుడు నెత్తిమీదికి రావటానికి అంగలు పంగలు చాచి చాచి వేస్తున్నాడు.

గోడవార నీడలో బీబీ కుర్చీతెచ్చి వేస్తే అతను కూర్చున్నాడు. తండ్రీకొడుకులు బావిలోంచి పైకి వచ్చారు. కాళ్లూచేతులు కడుక్కున్నారు. ముఖం మీద నీళ్లు చల్లుకున్నారు. గోడ వారకు వచ్చారు. గోడకు వీపులు మోటించి కుందు కూర్చున్నారు. గోవిందు భార్య ఎదురుగా వచ్చి నిలబడింది. ఏమీ ఎవరూ మాట్లాడుకో లేదు.

'తొలులు అయిపోయినాయా?'

'అయిపాయ'

'సరిపోతాయా?'

'సుడీ–కొల్లకి'

మళ్లీ ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

వినాయక్ వాళ్ల దగ్గరే వున్నాడు. మనస్సు లేదు. అది ఇల్లు వదిలి, బృహదీశ్వరాలయం దాటి, వీధి చివరదాకా పోయి, పొలాల్లోకి వెళ్లి, బలుబుల ఫేక్టరీ పైన విశాలమైన మైదానంలోకి తేరిపార చూస్తూ వుంది. ముళ్ల గడ్డి ఎండిపోతే ఎవరో నిప్పు పెట్టారు. పొలం తగలబడుతూ వుంది. మంట! పొగ! నల్లటి బూడిద. నేల కాలిన మచ్చ!


వానలు పడి, వేలకొత్త చిగుళ్లు వేయటానికి ఎండు గడ్డి ఎండాకాలం మండిపోక తప్పదు. గడ్డీ మామూలే! మంటా మామూలే! వానలు పడతాయా? మోళ్లు చిగుళ్లు వేస్తాయా! అతడి ఆశలు చిగుళ్లు తొడిగాయి. పొలాల్లో తిరిగి వచ్చిన అతడి మనస్సు ఇల్లు చేరేసరికి గోవిందు బావిలో దిగటానికి సిద్ధమవుతున్నాడు.

ఆరుతూటాలకు వైర్లు తొడిగాడు. వాటి చూట్టూ తాడు గట్టాడు. తాడు బొడ్లో దోపుకున్నాడు. మేకుకు కట్టిన మోకు లాగి చూశాడు. బావికి దండం పెట్టాడు. లోసలికి దిగాడు.

కొడుకు లోపలికి దిగలేదు. ఒడ్డునే ఉండి పోయాడు. లోపలికి దిగిన గోవిందు బీడీ తాగటం లేదు. మాష్టర్ని చూచి, పుస్తకాలు సర్దుకొంటున్న ఒకటో తరగతి పిల్లవాడు లాగా ఉన్నాడు. దేవుడి దగ్గర తీర్థప్రసాదాల కోసం దోసిలి చాపిన భక్తుడి లాగా వున్నాడు.

ఆరుతొలుల్లో తడి గుడ్డతో తుడిచాడు. పూర్తిగా తుడిచాడు. పొడిగా చేశాడు. బండ శుభ్రంగా ఉంది.





## చాలారాశారు చాలు–సుస్మిత

**మా**జీ విశ్వసుందరి సుస్మితాసేన్‌కి నటిస్తున్న సినిమాలు హిట్ కాకపోతున్నా ఏదోరకంగా పబ్లిసిటీ తెచ్చుకుని అందరి నోళ్లలో నానుతోంది. సంజయ్ కపూర్‌కూ నాకూ చాలాచాలా ఉందని ఎన్నోరకాలుగా రాశారు. ఇప్పటికి రాసింది చాలు ఇక ఈ సంగతి గురించి నేనేం చెప్పను–అంటోంది. మా రిలేషన్ గురించి ఇంకేం రాయగలిగేది లేదు. సంజయ్ కపూర్ ఫెంటాస్టిక్ హీరో. 'సిర్ఫ్‌తుమ్'లో అతనితో నటించి నేనెంతో ఆనందించాను అని అంటోంది నర్మగర్భితంగా అసలు సంగతి బైటపెట్టింది.

తాగి పారేసిన బీడీ ముక్కలు ఏరి బొడ్లో దోపుకున్నాడు. ఏ మురికీ లేదు. తొలులు కళ్లై, బండ దేవత లాగా వుంది. గంగా భవానిలాగా ఉంది.

బొడ్డులో నుంచి తాడు లాగాడు. వేల బడుతున్న తూటాల కట్ట చేతికి వచ్చింది. కట్ట విప్పాడు. ఒక్కొక్క తూటా ఒక్కొక్క తొలిలో పెట్టాడు. అది దాదాపు మునిగి పోయింది తొలిలో. ఆరు తూటాల వైర్లు చేత బుచ్చుకున్నాడు. వైర్లు లాగి చూశాడు. తూటాలు కదలకుండా తొలుల్లో కూర్చున్నాయి. వైర్ల చివర్లు కలిపి కట్టాడు. పైకి చూశాడు. భార్య, కొడుకు, వినాయక్, భాగీరథి పిల్లలు తొంగి చూస్తున్నారు. పైకి వచ్చే మోకు కట్టిన మేకును గట్టి చేయమన్నాడు. మోకు లాగి చూశాడు. గట్టిగా ఉందనుకొన్న తరువాత చెప్పాడు.

'ఈ సగాలికెవుల్లూ రావొద్దు! అరవండి. పొండి'

భార్య ఒక పక్కకు కొడుకు మరో పక్కకు వెళ్లారు. జనం రాపోకలు ఆపారు, బావి చూట్టూ వంద గజాలు దూరంగా జనాన్ని ఆపారు.

'మీరూ పొండి సా(వీ!' అన్నాడు గోవిందు.

గోవిందును ఒక్కణ్ణే అక్కడ వదిలి వెళ్లటం అతని కిష్టం లేదు. ప్రమాదం తెలిసిందే!

'ఇంటోకి బో సా(వీ–'

అందరూ ఇంట్లోకి పోయారు. తలుపులు కిటికీలు వేసుకున్నారు. కిటికీ కొంచం తీసి అతను బావి వైపు చూస్తున్నాడు.

తూటాలు పేలినప్పుడు రాళ్లు పైకి లేస్తాయి. చాలా బలంగా లేస్తాయి. పైకి లేచిన రాయి బండ. గాతిముక్క మీద పడితే తల పగులుతుంది. బండ పేలినపుడు మరీ కష్టం. ప్రాణాపాయం కూడా వుండ వచ్చు.

చుట్టుపక్కల వాళ్ల అరుపులకు జనం ఆగిపోయారు. ఎక్కడి వాళ్లు అక్కడ నిలబడి పోయారు. మనుషులు, సైకిళ్లు, రిక్షాలు ఎక్కడివక్కడ బంద్! కర్ఫ్యూ విధించిన నగరంలాగా రోడ్డు మారిపోయింది. బావి చుట్టు పిట్ట కూడా మెదలడం లేదు.

బావిలో గోవిందు వైర్లు చివర్లు అన్నీ కలిపి కట్టిన తాడు మళ్లీ లాగి చూచి ఒక చోట పెట్టాడు. పైకి చూశాడు.

వాటిని అంటించాలి. ఆడూ ఒకేసారి అంటుకోవాలి. వాటి కొసలన్నీ ఒకే కదురుగా ఉన్నాయి. అంటించిన తరువాత తాడు మీదగా బావిలోంచి పైకి ఎక్కి రావాలి. దూరంగా పోవాలి. గోడ వారకయినా చేరాలి. చెట్టుకిందకయినా చేరాలి. వైర్లు కాలి, తూటాలు పేలి, రాళ్లు పగిలి, పైకెగిరేలోగా వాటికి దొరకనంత దూరంగా, సురక్షితంగా పోవాలి. బావిలోంచి వేగంగా ఎక్కలేక పోయినా, దూరంగా పోలేక పోయినా ప్రమాదమే!

అంతా సవ్యంగా వుందనుకొన్న తరువాత అగ్గిపుల్ల తీశాడు. ఏం పొరపాటు చేసినా గోవిందు ప్రాణానికి ప్రమాదం.

ఆరు వైర్లు కుదురుగా పెట్టి అగ్గిపుల్ల గీసి అంటించాడు. వైర్లు అంటుకొన్నాయి. ఆరూ అంటుకొన్నాయని నమ్మకం కుదరగానే తాడు పుచ్చుకొన్నాడు. నెమ్మదిగా ధైర్యంగా బావి గోడ కన్నంలో కాలు పెడుతూ, ఒక్కొక్క కన్నం దాటుతూ, మోకు మీదుగా గోవిందు ప్రైమ్మినిష్టర్ ఉపన్యాసం ఇచ్చినట్లుగా, శ్రీనివాస్ మాండలిన్ వాయించినట్లుగా, ఘంటసాల పాడినట్లుగా, పైకి, పైపైకి, సాగి ఎక్కి వస్తున్నాడు. వస్తూ వెనక్కు చూశాడు. వైర్లు అన్నీ అంటుకొన్నాయి. అన్ని వైర్లు కలిసి కట్టిన దారం ఊడి పోయింది. వైర్లు వేరువేరయ్యాయి. ఏ తూటా దగ్గరకా వైరు చురచుర కాలుకొంటూ పోతూ ఉంది. బిలియర్డ్ బంతుల్లాగా చెల్లా చెదురుగా మండుతున్నాయి. ఎవరి క్లాసుకు వాళ్లు వెళ్లే స్కూలుకు ఆలస్యమయిన పిల్లల్లాగా చకచక మండుతున్నాయి వైర్లు.

గోవిందు పైకి ఎక్కి వస్తున్నాడు. వినాయక్ కిటికీలో నుంచి, గోవిందు తల చూశాడు. ఇంకా పూర్తిగా గోవిందు పైకి రాలేదు.

ఉన్నట్టుండి పెరిల్లుమని శబ్దం వినబడింది. బావి చుట్టూ వంద గజాల దూరం నుంచి అల్లకల్లోలంగా అరుపులు. అంతలోనే నిశ్శబ్దం. బావిలోంచి ఎక్కి వస్తున్న గోవిందు గట్టు మీదికి ఎక్కినట్టు రాలేదు. తోసినట్లు వచ్చాడు. నెట్టినట్లు వచ్చాడు. ఎక్కిన వాడు నిలబడ లేదు. కూలబడ్డాడు. కాళ్లూ చేతులూ కూడదీసుకుని చెట్టుకిందికి పోయాడు.

మళ్లీ శబ్దం. పిడుగు పడ్డట్లుంది. బండ లేచింది. చెట్టుమీద పడింది. కొమ్మ విరిగింది. గోవిందు చెట్టు కింద నుంచి కుంటుతూ కుంటుతూ నడచి పోసాగాడు.

మళ్లీ శబ్దం! ఉరుమురిమినట్లు! గోవిందు కనబడటం లేదు. ఏమయ్యాడు? కూర్చున్నాడా? నడుస్తున్నాడా? దూరంగా పోతున్నాడా?

మళ్లీ బలంగా రెండు మేఘాలు ఢీకొన్నట్లు పిడుగులు పడుతున్నట్లు శబ్దాలు. రాళ్లు ముక్కలై వాన కురిసినట్లు పడుతున్నాయి. ఇంటిమీద పెద్ద రాయి పడి, ఇల్లు పడుతుందా అన్నంతగా శబ్దం చేసింది.

గోవిందు కనిపించటం లేదు.

పగిలిన రాళ్లు రవ్వలై పైకి లేస్తున్నాయి.

దీపావళి నాడు చిచ్చు బుడ్డి రవ్వలు చిమ్మినట్లు నాటుబావి రాళ్లు చిమ్ముతూ ఉంది.

ఉన్నట్టుండి మళ్లీ శబ్దం. ఓటికుండ పగిలినట్లు మోత. రాళ్లు లేవలేదు. శబ్దం ఘనంగా లేదు.

పిచికారీ కొడితే నీళ్లు చిమ్మించి కొట్టినట్టు బావిలో నించి వేపచెట్టు ఎత్తుదాకా శబ్దంతో పాటు నీళ్లు ఒక్కసారి, మెరుపు మెరిసినట్లు ఎగిరి పడ్డాయి. ఫౌంటెన్ చిమ్మినట్లు ఒక్క క్షణకాలం అనిపించింది.

ఆరు తూటాలు పేలటం ఆగిపోయింది, అతను బైటికి వచ్చేసరికి బావి చుట్టూ నిశ్శబ్దం రాజ్యం చేస్తూ ఉంది. అంతదాకా ఉన్న శబ్దం ఇష్టమయింది. నిశ్శబ్దమూ ఇష్టంగా ఉంది, గోవిందు కనిపించ లేదు.

వినాయక్ కళ్లూ కాళ్లూ, గోవిందు కోసం వెదుకుతున్నాయి.

గోవిందు కనిపించలేదు. అతడి భార్య కనిపించ లేదు. కొడుకు కనిపించ లేదు. అన్ని పక్కలా ఆగిపోయిన మనుషులు ముందుకు వస్తున్నారు. బావి చుట్టూ చేరుతున్నారు. బావిలోంచి లేచి పడ్డ రాళ్లు రప్పలు లాగా చిందరవందరగా జనం.

భాగీరథి పిల్లలు, బీబీ వెలుపలికి వచ్చారు, అందర్నీ అందరూ చూస్తున్నారు. గోవిందు కోసం చుట్టూ చూస్తున్న అతనికి జమ్మిచెట్టు కింద, పాముల పుట్ట పక్కన, చెట్టు చుట్టూ కట్టిన అరుగు మీద గోవిందు కూర్చున్నాడు.

## పూజాభట్ పై నో కామెంట్ – గట్టు

**పూ**జా భట్‌కూ నాకూ లవ్వు ఉందని మీరెంత రాసుకున్నా, ఏం రాసినా 'నో కామెంట్' అంటున్నాడు పూజా కొత్త ప్రియుడు– గట్టూ. నామీద రూమర్లు వస్తూనే ఉన్నాయి. గతంలో ట్వింకిల్ ఖన్నాతో సరిసరి అన్నారు, ఇప్పుడేమో పూజాతో అంటున్నారు. నా పర్సనల్ లైఫ్ గురించి నేనెక్కడా మాట్లాడను. అంటూ ఆ లవ్ సంగతి చెప్పకుండానే దాటేశాడు.



పరుగు పరుగున పోయిన వినాయక్ 'ఏమయిందే మయింది' అన్నాడు.

'ఏ(వీ కాలేదు సా(వీ' అన్నాడు గోవిందు. కట్టు కొన్న పంచ ఎర్రగా ఉంది. నెత్తురు మరక!

'ఏందీ నెత్తురు?' అతను కంగారుగా ఉన్నాడు.

'ఐంది సా(వీ' అని మొదటి తూటా పేలటం, పెద్ద రాయి ముక్క లేవటం, ముడ్డికి తగలటం, అది మనిషిని ఎత్తి గట్టున పడేయటం, దాని దెబ్బకు పిర్ర లు పగలటం, నెత్తురు రావటం చెప్పాడు.

ముడ్డీ, ముడ్డిమీద బట్ట చీలికలు పేలికలు అయి పోయాయి. నెత్తురు కారుతూ ఉంది. వద్దన్నా వినకుండా గోవిందుకు నడుం మీద మోకాళ్లకు పైన కట్టు గట్టాడు. నెత్తురు కారుతూనే ఉంది. వినాయక్ ఏడుస్తున్నాడేమో ఎవరికీ తెలియదు. ముక్కు చీదుతున్నాడు. కళ్లు తుడుచుకొంటున్నాడు.

'ఆసుపత్తిరి కెందుకు సా(వీ! సుడీ సిటికలో పాయ'

వినాయక్‌కి నమ్మకం కలిగించటానికి గోవిందు నడవ సాగాడు. కుంటుతూనే ఉన్నాడు. ఎవరెవరో ఎదురొస్తున్నారు. ఏమేమో చెబుతున్నారు. అతనేమీ వినటం లేదు. గోవిందునే చూస్తున్నాడు.

అతడి నడక మామూలుగా లేదు.

'నీ బిడ్డల కట్టాలిట్టా తీరిపాయ సా(వీ'

'యాంది సా(వీ( యాందయిందబ్బా- యెందు కిట్టా సుడీ- ఇదేందీ మనిసి- యాడవొద్దు సా(వీ(! నా కేందీ గాలా! సుడీ!' లేచి నిలబడ్డాడు. జనం చుట్టూ పోగయ్యారు.

'హాస్పిటల్‌కి పోదాం. డాక్టరును కలుద్దాం.'

'అయి తోడి పారబొయ్యాల్ల' ఎవరెవరో ఏమేమో అంటున్నారు.

ఎవరూ తోడి బావి శుభ్రం చేయలేరు. ఆ బావిలో గోవిందు చెమట ఉంది. రక్తముంది. కన్నీరుంది. అది పెద్ద ఊట- దానికి అడ్డం లేదు. అంత పెద్ద జల. పిడికిలి అంత రంధ్రం. బండ పగిలి కన్నం పడి నీరు పైకి ఎగదన్నింది. మూడు నిలువుల నీరొచ్చింది.

గోవిందు భార్య కడవతో నీళ్లు తోడి కడవకు కడవ తెచ్చింది.

'నీళ్లు తాగు సా(వీ(!'

'నువ్వు తాగు' అని కడవ నోటి దగ్గర పెట్టాడు. చేయి అడ్డం పెట్టుకొని గోవిందు తాగాడు. దాహం తీరేదాకా తాగాడు. సగం కడవ తాగినట్లు తాగాడు. పక్కకు పడ్డ నీళ్లతో గోవిందు ముఖం కడిగాడు వినాయక్. 'నీళ్లు తాగు సా(వీ(!' అంటూనే ఉన్నాడు గోవిందు. కడవలో మిగిలిన నీళ్లు అతను తాగుబోతుంటే గోవిందు వారించాడు. నా యంగిలి సా(వీ( మారాజా!–

నీ ఎంగిలేమిటి–నా ఎంగిలేమిటి? వీటికి ఎంగిలి లేదు. గంగకు ఎంగిలి లేదు. నీ ఎంగిలని నేను మానవలసి వస్తే బావిని వాడుకోరాదు. బావి అంతా నీ ఎంగిలే! నీ చెమటే! నీ నెత్తురే! నీ కన్నీరే! నీ బీడీ ముక్కలే! నీ బీడీ బూడిదే! నేలే! మట్టే! అయినా గంగ పవిత్ర.

అతను కడవలో నీళ్లు తాగుతుంటే గోవిందు, అతడి భార్య, కొడుకు ఆశ్చర్యంగా చూస్తూ నిలబడ్డారు. ఇంట్లో వాళ్లందరూ, వస్తూపోతూ తొంగి చూచిన వాళ్లందరూ నీళ్లు తాగారు.

టెంకాయ నీళ్లన్నారు. గంగన్నారు. అమృతమన్నారు.

'ఎల్‌నీరుగాయ నీల్లు సా(వీ(' అన్నాడు గోవిందు.

వినాయక్ బావిలోకి చూశాడు. అది నిండు కుండలాగా తొణికిసలాడుతూ ఉంది. నెలలు నిండిన మనిషిలా బరువుగా ఉంది. అమ్మలాగా ఓర్పుగా ఉంది. భూదేవి ప్రేమలాగా తల వూపుతూ ఉంది.




గంగాభవాని పైకి వరంలాగా వస్తూ ఉంది.

'ఈ బాయి ఎప్పటికీ ఒట్టిపోదు సా(వీ(! రాతి బండల నడిమి నీల్లు!'

బావిని చూస్తే ఆనందం. గోవిందును చూస్తే బాధ.

వినాయక్ కళ్లనిండా నీళ్లు. ఈ కన్నీరు అనందం దుఃఖం రెండింటినీ చెబుతుంది.

నీళ్లు తాగిన వినాయక్ ముఖం పెద్దకొడుకు తుడుస్తుంటే రిక్షాను పిలుచుకొని రమ్మన్నాడు తండ్రి కొడుకు చేయి ముద్దాడుతూ.

ఈ ఇంటి ఇల్లాలు పేరు భాగీరథి. ఇంటిపేరు నాపబండ మీద, భాగీరథి వుంది. ఈ ఇంట్లో మునుపు గంగ లేదు. ఇక వుంటుంది.

నీళ్లుంటే మనుషులు శాంత చిత్తులౌతారు. తపోవనంలో ప్రశాంతి ఉంటుంది. చెట్లు మొలుస్తాయి. పెరుగుతాయి. పెద్దవవుతాయి.

నారాయణపురంలో నరనారాయణులిద్దరూ నివసిస్తారు. అనంతపురం వస్తూ పోతూ ఉంటారు.

నీళ్లుంటే అనంతపురం అనంత సంపన్నమే కాదు. ఐహికంగా, ఆముష్మికంగా అనంత సౌందర్యమవుతుంది.

భాగీరథిలో నుంచి బైటికి వచ్చిన చిరంజీవులు తపోవనం నుంచి బయలుదేరి నారాయణపురం బాటలో భవిష్యత్తును వెదుక్కొంటూ అదృష్టవంతులై అనంతపథకాములై అనంతపురం చేరుకొంటారు.

పెద్దకొడుకు రిక్షాతో వచ్చాడు. గోవిందును, అతడి భార్యను, కొడుకును రిక్షాలో కూర్చోబెట్టుకుని వినాయక్ సైకిల్ మీద అనంతపురం తీసుకొని పోతున్నాడు. సూర్యుడు కూడేట్లో కుంకుతూ ఉన్నాడు. ఇదే సూర్యుడు మళ్లీ రేపు దేవరకొండై ఉదయిస్తాడు.

సైకిలూ, రిక్షా డాక్టరు కోసం అనంతపురం వైపు సాగిపోతున్నాయి.

(అయిపోయింది)